# మనం
## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 27 - జూన్ - 2026 : పేజీలు 8


## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి



- ఈఆర్‌వోలు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా అధికారులు వారి సంబంధిత కార్యాలయాల్లో సర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 26 మనంన్యూస్ :** ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈఆర్‌వోలు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం నగరం లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, వివిధ శాఖల

మిగతా 2లో

### ఎన్నో ఏళ్ల తాగునీటి ఇబ్బందులకు

# శాశ్వత పరిష్కారం ఇంటింటికి కుళాయి పథకం




- ఏఐబి నిధులు 178.74కోట్లతో శాశ్వత తాగునీటి పథకానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని
- అపరభగీరథుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పీఏబీఆర్ నుంచి మున్సిపాలిటీకి తాగునీరు
- కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 6 పెద్ద ట్యాంకులు నిర్మాణం

**కళ్యాణదుర్గం జూన్ 26 మనంన్యూస్ :** రాష్ట్రంలో అనేక సాగు, తాగునీటి పథకాలపై ప్రత్యేక ద్రుష్టి సారించి అనేక లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ, ఏ ఒక్కరు తాగునీటికి ఇబ్బంది పడకూడదు అని పథకాలను ముందుకు తీసుకువస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుమనందరి పాలిట అపరభగీరథుడిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు కళ్యాణదుర్గం



మున్సిపాలిటీకి శాశ్వత తాగునీటి పథకానికి ఏఐబీ నిధుల ద్వారా 178.74 కోట్ల రూపాయల నిధులతో నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, వేల మంది మహిళా మణులు, టీడీపీ నాయకులు, జిందాల్ ప్రతినిధులు, అధికారులతో కలసి భూమిపూజ చేయడం జరిగింది..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నాటి మంత్రులు బొత్స సత్యనారాయణ, ఉషా శ్రీ చరణ్ కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి తాగునీరు అందించే పథకానికి కొబ్బరికాయ కొట్టి కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు కావాలని డిమాండ్ చేయడంతో వాళ్ళు పనులు మేము చేయలేము అంటూ వదిలేసి వెళ్లిపోయారని, కనీసం ఈ ప్రాంత ప్రజల తాగు నీటి ఇబ్బందులను పట్టించుకోలేదు అంటే కేవలం డబ్బు సంపాదనే ముఖ్యద్యేయంగా పనిచేశారని, నేడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇటు పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారంటే నేటి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు..ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వకుండానే రెండు రోజుల క్రితం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నట్లు ప్రకటించడం హార్షనీయమని, తద్వారా ఒక్కో కుటుంబానికి 3.20 కోట్ల రూపా యల ఆర్థిక లాభం చేకూరుతుంద న్నారు.. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని దాదాపు

మిగతా 2లో



## శోభాయమానంగా కుల్లాయిస్వామి పెద్ద సరిగెత్తు



**నార్పల జూన్ 26 మనంన్యూస్ :** గూగూడు కుల్లాయి స్వామి మొహరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెద్ద సరిగద్దు సందర్భంగా గూగూడు గ్రామం ఆధ్యాత్మిక సౌభాగ్యమానంగా మారింది. శుక్రవారం పెద్ద సరిగెత్తు కావడంతో గూగూడు గ్రామానికి కుల్లాయి స్వామి భక్తాదులు భారీగా తరలి రావడంతో గ్రామ వీధులు ఆలయ పరిసరాలు భక్తాదులతో కిటకిటలాడయి. కుల్లాయి స్వామి భక్తాదులు మొక్కుబడులు చెల్లించడానికి పొర్లు దండాలు చేశారు. స్వామికి పానకాలను ఇతర మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్ద సరిగెత్తు సందర్భంగా ఆలయ ముజావర్ హుస్సేనప్ప, ఆంజనేయ స్వామి అర్చకులు వెంకటాచలపతి, సురేంద్ర బాబు ప్రత్యేక పూజలను నిర్వహించారు.



## కదిరి నియోజకవర్గం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం...

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి జూన్ 26 మనంన్యూస్:** కదిరినియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు నియోజకవర్గాన్ని పర్యాట కేంద్రంగా స్పిరిచువల్, ఎకో టూరిజంగా అభివృద్ధి చేయు దానిలో భాగంగా, జరిగిన కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ప్రసాద్ స్కీం కింద ఆగమ శాస్త్రం ప్రకారం పట్టణంలో వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం సుందరీకరణకు, చేయవలసిన అభివృద్ధి పనులపై పుర ప్రజల పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించి

మిగతా 2లో

## చంద్రబాబు అండతో తాడిపత్రిలో రెచ్చిపోతున్న అసాంఘిక శక్తులు

✦ వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ✦ తాడిపత్రిలో ప్రత్యేక రాజ్యాంగం నడుస్తోందా : విశ్వేశ్వరరెడ్డి



మిగతా 2లో

**అనంతపురం, జూన్ 26 మనంన్యూస్ :** వైఎస్ఆర్‌సీపీ నాయకులపై టీడీపీ మూకల దాడులను నిరసిస్తూ శుక్రవారం తాడిపత్రిలోని గాంధీ విగ్రహం వద్ద సామూహిక దీక్షకు పిలుపునిచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.అనంతపురం నుంచి తాడిపత్రికి వెళ్లకుండా వైసీపీ జిల్లా అధ్యక్షులుఅనంతవెంకట రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ శ్రేణులను వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు.పోలీసుల తీరును నిరసిస్తూ కోర్టు రోడ్డులో బైఠాయించిన అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి.. మరోసారి అరెస్ట్ చేసి గృహ నిర్బంధంలో ఉంచిన పోలీసులు. పోలీసుల తీరుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహం.అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరంకుశ పాలన సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టే సంస్కృతి తెచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలియజేస్తామని చెప్పినా అనుమతులు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో పోలీసులు టీడీపీ కార్యకర్తలుగా పని చేసే దుస్థితికి వచ్చింది. 43 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఎన్నడూ ఇంత దిగజారిన పోలీసులను చూడలేదు. కూటమి అధికారంలోకి



## ఎన్నో ఏళ్ల తాగునీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం ఇంటింటికి కుళాయి పథకం

12 కుటుంబాలకు ఉచితంగా కుళాయి వేయించి తాగునీటిని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.కేవలం భూమిపూజ మాత్రమే కాదని నేటినుంచేపనులుప్రారంభిస్తున్నామనితెలిపారు.. పైపులైన్లు వేసేటప్పుడు డ్యామేజ్ అయ్యే చిన్నచిన్న సీసీ రోడ్లను కూడా కంపెనీ వాళ్ళే వేసి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పామన్నారు.. రాబోయే 20ఏళ్ల వరకు తాగునీటి ఇబ్బందులు రాకుండా పరిష్కారం అవుతుందని, 2028 నాటికి బీటీపీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారని, ఇప్పటికే మన ప్రాంతంలో వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మన ప్రాంతంలో కూడాఅనేకపరిశ్రమలు రాబో తున్నాయని మన ప్రాంతం కూడా పారిశ్రామిక ప్రాంతంగాఅభివృద్ధిచెందుతుందన్నారు..త్వరలోనేకొత్త పింఛన్లు అందిస్తామని, వైసీపీ పార్టీ గొడ్డలి పార్టీగా పేరు మార్చుకుంటే బాగుంటుందన్నారు.

## చంద్రబాబు అండతో తాడిపత్రిలో రెచ్చిపోతున్న అసాంఘిక శక్తులు

వచ్చాక ఐపీఎస్‌లు టీడీపీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్నారు. రాష్ట్రంలోని 174 నియోజకవర్గంలో ఒక పరిస్థితి ఉంటే.. తాడిపత్రిలో మాత్రం మరో పరిస్థితి ఉంది.తాడిపత్రిలో మట్కా, గంజాయి విచ్చలవిడిగా జరుగుతోంది. వాటిని అడ్డుకోవడంలో పోలీసులు విఫలం అయ్యారు.వైఎస్ఆర్‌సీపీ నేతలు ప్రశ్నిస్తుంటే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుపడుతుందని మా పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి అనుచరులు పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేస్తున్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి గ్రామాల్లోకి దండయాత్రగా వెళ్లినా పోలీసులు అడ్డుకునే పరిస్థితి లేదు. కానీ మేం శాంతియుతంగా నిరసన తెలియజేస్తామంటే అడ్డుకుంటున్నారు. మొన్న తాడిపత్రిలో వైసీపీ నాయకులపై పోలీసుల సమక్షంలోనే దాడులు జరిగాయి. తాడిపత్రిలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసే ధైర్యం చంద్రబాబుకు లేదా? చంద్రబాబు అండతోనే తాడిపత్రిలో అసాంఘిక శక్తులు రెచ్చిపోతున్నాయి. మేం ప్రశ్నిస్తే మా ఇళ్ల వద్దకు వస్తామని బెదిరిస్తున్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి మాటలు ఎస్పీకి వినపడం లేదా? మా పోరాటం ఇంతటితో ఆగదు. జిల్లా అంతా ఉద్యమిస్తాం. అప్రజాస్వామిక విధానాలపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారుస్తాం. విశ్వేశ్వరరెడ్డి కామెంట్స్ : తాడిపత్రిలో అప్రజాస్వామిక విధానాలపై మేంపోరాడుతున్నాం. పోలీసులు కట్టడి చేయాల్సింది మమ్మల్నా? లేక తాడిపత్రిలో దాడులు చేస్తున్న వాళ్లనా?ఈ రోజు పెద్దారెడ్డి ఇంటి చుట్టూ ముళ్ల కంచెవేశారు. ఇళ్లు దాటకూడదని అంటున్నారు. తాడిపత్రిలో ప్రత్యేక రాజ్యాంగం ఉందా? ప్రత్యేక ప్రతిపత్తి ఏమైనా కల్పించరా?ఇతర పార్టీలను లేకుండా చేస్తామంటే కుదరదు.జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇప్పటికైనా విజ్ఞత ప్రదర్శించాలని కోరుతున్నా. డెమోక్రటిక్‌గా అందరూ పని చేద్దాం.


## కదిరి నియోజకవర్గం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

కే పి ఎమ్ జి వారి సంస్థ నిర్వహించిన పవర్ ప్రజెంటేషన్ లో పాల్గొని కే పిఎమ్‌జి సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలోకదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తో పాటు మున్సిపల్ కమిషనర్ ఆ జయ్ కుమార్,ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి,డీఎస్పీ శివనారాయణ స్వామి,సీఐ నారాయణ రెడ్డి, కే పి ఎమ్ జి సంస్థ ప్రతినిధులు కదిరి ప్రముఖ పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం జూన్ 26 మనం న్యూస్** : పట్టణంలోని గోవిందరాజులు కల్యాణమంటపంలో జరిగిన అవినాష్ చౌదరి వెడ్స్ శోభారాణిల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ నాయకులు పాల్గొన్నారు



## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

హెచ్‌వోడీలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో 2002 ఓటరు జాబితా అందుబాటులో ఉండేలా సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్యూమరేషన్‌లో పూర్తి పారదర్శకత పాటించాలనీ సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ మరియు వార్డు సచివాలయాల్లో 2002 ఓటరు జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, ప్రజలు తమ వివరాల ధృవీకరణ కోసం ఇబ్బందులు పడకుండా ప్రతి సచివాలయంలో ఒకటి లేదా రెండు ఓటరు జాబితాలను ప్రింట్ చేసి హెల్ప్‌డెస్క్‌ల ద్వారా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు వారి సంబంధిత కార్యాలయాల్లో సర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు. బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టేలా ఈఆర్‌వోలు నిరంతరం పర్యవేక్షించాలని, ఆన్‌లైన్ వెరిఫికేషన్ విధానంపై బీఎల్‌వోలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎలక్టోరల్ రోల్‌లో ఉన్న అన్‌మ్యాప్డ్, అనామలీస్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత ఈఎఫ్ ఫారాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. బీఎల్‌వోల వద్ద అందుబాటులో ఉండే అన్‌మ్యాప్డ్, అనామలీస్, ఆన్‌లైన్ మ్యాపింగ్ వివరాలను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా సరిచూసుకోవాలని, బిఎల్ఎతో కలిసి ప్రతి రోజు సాయంత్రం కనీసం గంట సేపు రచ్చబండ లాంటి కామన్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో క్రమం తప్పకుండా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో పలువురు ఉదయం పనులకు వెళ్ళేవారు ఉంటారని కావున ఉదయంపూట తొందరగా, అలాగే సాయంత్రం కూడా ఎన్యూమరేషన్ సిబ్బంది ఇంటింటి సందర్శన చేసి ఈఎఫ్ ఫారాలు పంపిణీ మరియు పూర్తి అయిన వాటి కలెక్షన్, అప్లోడ్ జరగాలని అన్నారు. రేపటికల్లా 2 లక్షల పురోగతి చేయించాలని ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ పై వచ్చే ప్రతికూల వార్తలకు రీజాయిండర్ ఇవ్వాలని సూచించారు.అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ పురోగతిని మరింత వేగవంతం చేయాలని, శని, ఆదివారాలు, సోమవారం దినాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రజలు ఇళ్ల వద్దే అందుబాటులో ఉండే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ శాతం పెరగాలని ఆదేశించారు. ప్రతి రోజూ సాయంత్రం బీఎల్‌వోలు, బీఎల్ఏలతో సమీక్షించుకుని ఏ ఏ ప్రాంతాల్లో ఎన్ని ఫారాలు అప్‌లోడ్ అయ్యాయి, ఏవి పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు బీఎల్వో, బిఎల్ఏ సమావేశానికి సంబంధించిన ఫోటోగ్రాఫ్ ఆధారాలను ఈఆర్‌వోలు భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు ఈఆర్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బీఎల్‌వోలకు సహాయంగా ఈఎఫ్ ఫారం నింపడంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో, సహాయపడడంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. సచివాలయాల్లో ఉన్న ఎడ్యుకేషన్ సెక్రటరీలు లేదా తక్కువ పనిభారం ఉన్న ఇతర సిబ్బందిని గుర్తించి ఎన్యూమరేషన్ సపోర్టింగ్ విధులకు సహకారం కొరకు నియమించాలని సంబంధిత జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారిని ఆదేశించారు. డీఆర్‌డీఏ, మెప్మా, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామసభలు, మహిళా సంఘాల సమావేశాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు పర్యటించే సమయంలో వారికి స్థానిక సచివాలయ సిబ్బంది పూర్తి సహకారం అందేలా జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు సిబ్బంది అవసరమైన ప్రాంతాలను ఈఆర్‌వోలు ముందుగానే గుర్తించి జిల్లా అధికారులకు తెలియజేయాలని, సంబంధిత శాఖల అధికారులు వెంటనే సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠినక్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ హెచ్చరించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మలోల, అన్ని నియోజక వర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూ కబ్జాల కలకలం - కూటమి నాయకులపై వైసీపీ ఆరోపణలు

### కూటమి నాయకుల ఒత్తిళ్లతోనే అక్రమాలు జరుగుతున్నాయని వేణురెడ్డి ఆరోపణ




**హిందూపురం జూన్ 26 (మనంన్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో కూటమి నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, చిన్న చిన్న గుజిరి వ్యాపారుల నుంచి కూడా అక్రమంగా అఫ్తా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హిందూపురం వైఎస్సార్సీపీ సమన్వయకర్త దీపిక భర్త, పార్టీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి విలేకరుల సమావేశంలో తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు పెరుగు తున్నాయని, అధికారులను ఉపయోగించి భూ కబ్జాలకు సహకారం అందిస్తున్నారని ఆరోపిం చారు. దీంతో అసలైన భూ యజమానులు తీవ్రంగా నష్టపోతూ న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.చిలమత్తూరు మండలం మోతకుపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి అనే న్యాయవాది మరణించిన అనంతరం, ఆయన పేరుతో 2012లో వీలునామా రాసినట్లు నకిలీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు. ఆ వీలు నామాకు సంబంధించిన స్టాంపు పత్రాలు 2025లో కొనుగోలు చేసినవేనని పేర్కొన్నారు. ఆ నకిలీ పత్రాల ఆధారంగా వన్-బీ రికార్డులు మార్చి, అనంతరం సుమారు రూ.1.5 కోట్ల విలువైన భూమిని మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు.ఈవ్యవహారంలోరిజిస్ట్రార్, ఎమ్మార్వోలపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకువచ్చి మార్పులు చేయించారని ఆరోపించారు.అదేవిధంగా కొట్నూర్ ప్రాంతంలో ఒక మాజీ కౌన్సిలర్ ప్రభుత్వ భూమిని ఆక్రమించి బోర్లు వేసి చెట్లు నాటారని, మరో టీడీపీ నాయకుడు కొల్లకుంట సమీపంలో రహదారి పక్కనున్న విలువైన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు. హిందూపురంలో ఇటువంటి భూ కబ్జాలు పెరిగిపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు.పట్టణంలో గుజిరి వ్యాపారం చేసుకునే చిన్న వ్యాపారుల నుంచి కూడా ఫ్యాక్టరీలకు సరుకు తరలించాలంటే కేజీకి రూ.1 చొప్పున అఫ్తా చెల్లించాల్సి వస్తోందని ఆరోపించారు. చెల్లించని పక్షంలో అన్ని అనుమతులు ఉన్న వాహనాలను కూడా పోలీసులు స్టేషన్లకు తరలిస్తున్నారని పేర్కొన్నారు.ఇలాగే కొనసాగితే హిందూపురంలో జీవించాలంటే ప్రతి పౌరుడు ఎమ్మెల్యే కార్యాలయానికి కప్పం కట్టాల్సిన పరిస్థితి వస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా అక్రమాలు, దౌర్జన్యాలు ఆపాలని, లేదంటే బాధితులందరినీ ఏకం చేసి రోడ్డుపై పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు వర్షారెడ్డి కూడా పాల్గొని తన వాదనను మీడియా ముందు వివరించారు.



## గుడిబండలో భద్రతా చర్యల్లో భాగంగా 15 సోలార్ ఆధారిత సీసీ కెమెరాల వితరణ

**గుడిబండ జూన్ 26 మనం న్యూస్** : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, మడకశిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గుడిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా చర్యలను మరింతబలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గుడిబండ ఎస్ఐ రమేష్ బాబు సమన్వయంతో, గుడిబండ మండలం హిరేతుర్పి గొల్లటికి చెందిన స్థానిక వాస్తవ్యులు శ్రీ చిత్తప్ప 15 సోలార్ బేస్డ్ సీసీ కెమెరాలను శుక్రవారం గుడిబండ పోలీసులకు అందజేయడం జరిగింది. వీటిని గ్రామంలోని ముఖ్య కూడళ్లు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు మరియు భద్రతాపరంగా కీలకమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయనున్నారు.ఈ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, నేర కార్యకలాపాలను గుర్తించడం, ప్రజల భద్రతను పెంపొందించడం మరియు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు మరింత సహాయపడనుంది.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. సమాజ భద్రత కోసం ముందుకు వచ్చి సీసీ కెమెరాలను అందజేసిన శ్రీ చిత్తప్పనుఅభినందించారు.ప్రజలుతమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించినవెంటనేసమీపపోలీస్ స్టేషన్‌కు సమాచారంఅందించాలనిఎస్సైసూచించారు. కార్యక్రమంలో, సి ఐ రాజ్ కుమార్, ఎస్సై రమేష్ బాబు, దాసరపల్లి నాగభూషణ్ పాండురంగప్ప, బల్లె కట్ట ఈరన్న, జయన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతల్లో చూపించే కూటమి ప్రభుత్వం..



**కళ్యాణదుర్గం జూన్ 26 మనంన్యూస్ :** మాటలు చెప్పి వాటిని విస్మరించే ప్రభుత్వం కాదని చెప్పకపోయినా చెతల్లి చూపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అందులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శుక్రవారం ప్రజావేదిక నందు రాష్ట్ర ప్రభుత్వం 2004 కంటే ముందు ఉద్యోగాలు పొందిన వారికి నేడు రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానం అమలు చేసినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞత సభను ఉపాధ్యాయులు ఏర్పాటు చెసారు..అక్కడే ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యేఅమిలినేనిసురేంద్రబాబుపార్టీ పరిశీలకులు రామకృష్ణ ఉపాధ్యాయులు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేయడం జరిగింది..అనంతరం ఎమ్మెల్యే ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పాఠశాలలను నిర్వీర్యం చేసే 117 జీవో ఇవ్వడంతో అనేక ఇబ్బందులు పడ్డారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 117ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూశారని అంతే కాకుండా డీఎస్సీ నిర్వహించి ఏకంగా 16 వెలమందికి పైగా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు కల్పించారని తెలిపారు..జగన్ రెడ్డి ఎన్నికల సమయంలో కులాల మధ్య చిచ్చు పెట్టడం చేసి రాజకీయం చేయాలని చూస్తారని, ఎంతో మందికి చదువులు చెప్పే ఉపాధ్యాయులను బ్రాంది షాపుల ముందు కాపలా పెట్టిన ఘనుడు జగన్ అని, మన కళ్యాణదుర్గంలో రంగయ్య అనే వ్యక్తి నల్ల చొక్కా వేసుకుని అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నారు అంటూ తిరుగుతున్నారని, గత ప్రభుత్వాలి అసలు పేర్లు కూడా తెలియని నాశిరకమైన మధ్యాన్ని, కల్తీ మధ్యాన్ని అమ్మి ఆ సొమ్మంత తాడేపల్లి ప్యాలెస్ కు తరలించినప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడలేని రంగయ్య నేడు మద్యం స్కామ్ అంటూ డప్పుకొట్టుకుంటున్నారని, బెల్ట్ షాపులు పెట్టిందే వైసీపీ ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, వైసీపీ ప్రభుత్వం చేసిన అతి పెద్ద స్కామ్ మద్యం కుంభకోణం 3500 కోట్ల గురించి రాష్ట్రం మొత్తం చర్చిస్తుంటే అందులో మీ వైసీపీ నాయకులు అరెస్టులు జరిగి సిట్, ఈడీ అంటూ రోజుకు ఒకరు అరెస్టు చేస్తుంటే రంగయ్య ఇక్కడ తన ఇంచార్జ్ పదవి కోసం ఇక్కడ రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీటీపీ పథకం ఆశామాశి పథకం కాదని ఇప్పటికి పథకం పూర్తి చెసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, పథకం పూర్తి చేసి నీళ్లు ఇస్తే తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ మంత్రినిమ్మలరమానాయుడు , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌చిత్రపటాలు ప్రతిఇంట్లో పెట్టుకుంటారని,ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్బంగా ఒక్క పిలు పుతో 7437 యూనిట్ల రక్తం ఇచ్చారు అంటే అర్థం చేసుకోవాలని, గత మంత్రి ఇక్కడ అనేక అరాచకాలు చేసి ఇక్కడి నుంచి తరలిపోయిందని ఆనాడు కనీసం ఒక్క మాట కూడా మాట్లాడకుండా కనీసం ఒక్క రోజు కూడా మీడియా ముందు మాట్లాడలేని రంగయ్య నేడు మాట్లాడటం విడ్డురమని అన్నారు..ఒక్కో ఉపాధ్యాయ కుటుం బానికి ఓపీఎస్ పథకం ద్వారా 3 కోట్ల వరకు లబ్ది చేకూరుతుందని ఇది నిజంగా వారికుటుంబాలకు చాలా గొప్ప విషయమన్నారు..

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
- ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ ప్రత్యేక ద్రుష్టి సారించారు
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చెసిన ఎమ్మెల్యే, అబ్జర్వర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు



# సార్ కార్యక్రమాలపై సమీక్ష...

అర్హులైనప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి..

రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు



**సోమందేపల్లి టౌన్ జూన్ 26 మనంన్యూస్** : మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాలపై రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సోమందేపల్లి మండలం నాగినాయని చెరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి (బోయ) వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులుసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఓటరుజాబితాలసవరణప్రక్రియనుపారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలంలోని ప్రతి బూత్ పరిధిలో జరుగుతున్న సార్ కార్యక్రమాల పురోగతిని బూత్ వారీగా సమీక్షించి, ఓటర్ల వివరాలనమోదు, మార్పులు,చేర్పులు,తొలగింపులఅంశాలపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని,ఎటువంటిపొరపాట్లులేకుండాజాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు. ప్రజలకుఅవగాహన కల్పిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీర్ల చావిడీల దగ్గర సీసీ కెమెరాల ఏర్పాటు



**గుడిబండ జూన్ 26 మనం న్యూస్ :** గుడిబండ మండలంలో మొహరం పండుగ ప్రశాంతంగాజరగాలని ఉద్దేశంతో మందలపల్లి, రాయపురం, గుడిబండ, రాళ్లపల్లి గ్రామాల యందు ప్రతి పీర్ల చావిడి దగ్గర 4 సోలార్ జజ కేమారాలను ఏర్పాటు చేయడం జరిగిందని గుడిబండ ఎస్సై రమేష్ బాబు తెలిపారు.ఎవరైనా సరే ప్రశాంతముగా మోహర్రం పండుగ ఆనందంగా జరుపుకోవాలని ,అలా కాకుండా గొడవలు పడటం లాంటి చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలు చేసిన వారిపై దీచీా ఆక్ట్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. కావున గ్రామస్తులు మొహరం పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్టేషన్ కి రావాలి తప్ప, గొడవ పడవద్దు అని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు.

# ఘనంగా టిడిపి యువనాయకుడు డాక్టర్ సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

– అస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ వివిధ సేవకార్యక్రమాల్లో టిడిపి శ్రేణులు



**మడకశిర,జూన్ 26,మనంన్యూస్:** మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తనయుడు,తెలుగుదేశం పార్టీ యువనాయకుడు డాక్టర్ సునీల్ కుమార్ జన్మదిన వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మడకశిర మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వర్థ రామప్ప,మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్, తదితరుల ఆధ్వర్యంలో శుక్రవారం మడకశిర పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు,అభిమానులు కలసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టారు.డాక్టర్ సునీల్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం వారు పట్టణంలోని ప్రభుత్వ అస్పత్రి చేరుకుని రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసారు.తులసి దామ వృద్ధాశ్రమంలో వివిధ సేవా కార్యక్రమాలతో పాటు వృద్దులకు అన్నదానం,స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్బంగా టిడిపి యువనేత డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్బంగా ప్రత్యేక్షంగా,పరోక్షంగా, ఫోన్లలో, మెసేజ్,సోషల్ మీడియా,వాట్సాప్,పేస్ బుక్ తదితర విధాలుగా శుభాకాంక్షలు తెలియజేసి తన మంచిని కోరుకుంటూదీవించిఆశీర్వదించినపెద్దలకు,టిడిపి శ్రేణులకు,కార్యకర్తలకు,అభిమానులకు,ప్రతి ఒక్క రికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు నరసే గౌడ, పత్తికుంటనరేష్ ,తులసిదామ శివరామకృష్ణ, శ్రీనివాస్,రాజ్‌గోపాల్,నాగరాజుతదితరులు అధిక సంఖ్యలోటిడిపిశ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.





# మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత

– మత్తు వద్దు ప్రాణం ముద్దు విద్యార్థులకు అవగాహన – మడకశిర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ మురళి కిషోర్




**మడకశిర,జూన్ 26,మనంన్యూస్:** మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే మనందరి ఉమ్మడి లక్ష్యం కావాలని మడకశిర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ ఎం.మురళి కిషోర్ తెలిపారు.మడకశిర పట్టణంలోని సర్వోదయ జూనియర్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవంలో భాగంగా వాటి నిర్మూలన పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు భవిష్యత్తు ముద్దు అనే నినాధాన్ని ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టాలని అయన సూచించారు. తాత్కాలిక ఆనశీదం కోసం డ్రగ్స్‌కి అలవాటు పడితే జీవితాంతం నష్టపోవల్సి వస్తుందన్నారు. నేటి యువత సమాజం మత్తు పదార్థాలకు బానిసవుతున్నారన్నారు. తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుం టున్నారన్నారు.అలా కాకుండా భావి పౌరులైన విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల వాళ్లకు కూడా వాటి బారిన పడకుండా జాగ్రత్త పరుస్తూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయన వివరించారు. ఎన్ డిపిఎస్ చట్టం కింద మాధక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలకి సంబంధించినా శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తారని అయన స్పష్టంగా వివరించారు. అలాగే పరిసర ప్రాంతాలలో మాధక ద్రవ్యాల విక్రయాలు వినియోగానికి సంబంధించినా సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అంధించాలని సిఐ మురళి కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో పి అండ్ఇ ఎస్ఐ శంకర్, అడ్వకేట్ గోపినాథ్, కళాశాల కరస్పాండెంట్ దిలీప్, పిఅండ్ఇ శాఖ సిబ్బంది,సర్వో దయ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం,కళాశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జూలై 7న శృంగేరి జగద్గురువుల లేపాక్షి పర్యటన

భక్తులు దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందాలి చైర్మన్ పరిగి వేణుగోపాలరావు



**లేపాక్షి, జూన్ 26, మనం న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయానికి దక్షిణామ్నాయ శృంగేరి శ్రీ శారదా పీఠాధిపతులు, అనంత విభూషితులు, జగద్గురు శ్రీ శ్రీ విధు శేఖర భారతి మహా స్వామివారు జూలై 7వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు విజయ యాత్రలో భాగంగా విచ్చేయనున్నట్లు దేవస్థానం చైర్మన్‌పరిగి వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జగద్గురువుల దివ్య దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందాలని ఆయన కోరారు. విజయయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువుగారికి సమయం పరిమితంగా ఉండటంతో వ్యక్తిగతంగా లేదా ప్రత్యేక దర్శనాలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అందువల్ల భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించి, సామూహిక దర్శనం ద్వారా గురువుల అనుగ్రహాన్ని పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు, స్థానిక ప్రజలు సహకరించాలని చైర్మన్ పరిగి వేణుగోపాలరావు కోరారు.

## సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న డిఈ


– ఆలయ పునర్నిర్మాణం పై పాలకమండలితో ఆరా



**ఆత్మకూరు జూన్ 26 మనంన్యూస్ :** మల్టీ జోన్ 2 కర్నూలు దేవాదాయ శాఖ డిఈ శ్రీనివాసప్రసాద్‌శుక్రవారం ఆత్మకూరు మండలంలోని పంపునూరు సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ పాలకమండలి సభ్యులతో సుబ్రహ్మణ్యస్వామి పునర్ నిర్మాణ విషయంపై ఆరాధించారు దేవాలయ నిర్మాణ అనుమతులు దేవదాయ శాఖ మంజూరు చేసిన నిధులు వివరాలు పునర్నిర్మాణ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై చర్చించారు రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవతో పంపనూరు ఆలయానికి 6 కోట్ల 70 లక్షల నిధులుమంజూరైనట్లుపేర్కొన్నారుఆలయాలకు సంబంధించి దేవదాయ శాఖ నుంచి పొందాల్సిన అనుమతులను త్వరగా పూర్తి చేసుకొని ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని ఎక్కువమంది దాతల సహకారం తీసుకొని ముందుకు సాగాలని సూచించారు అనంతరం ముట్టాల ఆంజనేయ స్వామిదేవాలయాన్నిసందర్శించారు డిఈ వెంట ఈవోలుబి బాబు నాగేంద్రుడు ధర్మకర్తలు జి వేణుగోపాల్ రెడ్డి అమిలినేని నరేంద్ర కమిటీ సభ్యులు వేనాటి నాగేశ్వర్ రెడ్డి ఎం ఆనందు బాలా నాయక్ రాజప్ప సత్యసాయి జిల్లా శశిధర్ అనంతపురం జిల్లా ఏఈ హరిత దేవదాయ శాఖ సిబ్బంది ఉన్నారు

## అమరాపురం మండలం వర్కింగ్ జర్నలిస్టుల కార్యవర్గంలో కుంచిటి వక్కలిగలకు అవకాశం పట్ల హర్షం

– కుంచిటి వక్కలిగ సంఘం నాయకులు సోదరులు



**అమరాపురం,జూన్ 26,మనంన్యూస్:** అమరాపురంమండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్‌ల నూతన కార్యవర్గంలో మండలంలోఅత్యధిక శాతం జనాభా కలిగిన కుంచిటి వక్కలిగ వర్గంనకు చెందిన ఏఎస్‌మల్లికార్జున గౌడఅధ్యక్షులు గా,కె.సిద్దేశ్ కుమార్ గౌరవ ఆధ్యక్షులుగా,ఇసి సభ్యులుగా పిజె తిప్పేస్వామి,ఎన్ వి హనుమంతరాయ లకు అవకాశం కల్పిం చడంపట్ల అమరాపురం మండలం కుంచిటి వక్కలిగ సంఘం నాయకులు, సోదరులు తమ హర్షం వ్యక్తం చేసారు,ఈ సందర్భంగా నూతంగా ఏర్పాటైన అమరాపురం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులకు వారు పేరుపేరున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం అమరాపురం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం మంచి శుభపరిణామమన్నారు. ప్రధానంగా 30 సంవత్సరాలు నుండి మడకశిర తాలూకాలో ఇంతవరకు కుంచిటి ఒక్కలిగా సామాజిక వర్గంలో చాలామంది విలేకరులుగా ఉన్నారన్నారు. మడకశిర నియోజకవర్గంలో ఏ మండలంలో కూడా ఇప్పటి వరకు కుంచిటి వక్కలిగా విలేకరులను జర్నలిస్ట్‌యూనియన్‌లో ప్రాధాన్యత ఇచ్చిన సందర్భం సూన్యమ్మ న్నారు. అయినను ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం జనాభా ఉన్న కుంచిటి వక్కలిగలు ఉన్నారన్నారు. అమరాపురం మండలంలో కూడా అత్యధిక శాతం కుంచిటి ఒక్కలిగ వర్గం నకు చెందిన విలేకరులు వివిధ పత్రికల్లో కొనసా గుతున్నారన్నారు. ఇదిలా ఉండగా అమరాపురంలో గురువారం నూతనంగా ఎన్నుకున్న అమరాపురంప్రింట్‌అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గంలోకుంచిటివక్కలిగా సముదాయం వారికిఅధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు ఈసిసభ్యులుగా ఎంపికచేసిప్రాధాన్యతకల్పించాలన్నతపనతో మం డల జర్నలిస్టులుఅందరు కలసిచర్చించి ఏకగ్రీవనిర్ణయంతీసుకొని నూతన కార్యవర్గంనుఎన్నుకోవడంఎంతోఅభినందనీయమనికుంచిటివక్కలిగా సముదాయం నాయకులు,సోదరులు,యువకులువారికిప్రత్యేకశుభాకాంక్షలు తెలియజేసారు.

# 'స్వర' ఆసుపత్రిలో క్యాన్సర్ వైద్య విభాగం ప్రారంభం



**అనంతపురం , జూన్ 26 మనం న్యూస్ :** బెంగళూరులోని అపోలో ఆసుపత్రుల క్యాన్సర్ వైద్య చికిత్సా విభాగం, కర్ణాటక ప్రాంత క్యాన్సర్ విజ్ఞాన విభాగ అధిపతి, సీనియర్ వైద్య నిపుణులు, విద్యా సలహాదారు డాక్టర్ విశ్వనాథ్ ఎస్ నేతృత్వంలో అనంతపురంలోని స్వర ఆసుపత్రిలో ఒక ప్రత్యేక క్యాన్సర్ ఔట్–పేషెంట్ విభాగాన్ని (బహిరంగ రోగుల విభాగం) ప్రారంభించారు. అపోలో ఆసుపత్రి వైద్య నైపుణ్యం, సహకారంతో ప్రారంభమైన ఈ కొత్త విభాగం ద్వారా అనంతపురం, చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు సేవలు అందనున్నాయి. దీనిద్వారా ప్రత్యేక చికిత్స కోసం రోగులు సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు చేయవలసిన అవసరం తప్పుతుంది.డాక్టర్ వి. రాకేష్ (సీనియర్ హృద్రోగ నిపుణులు), డాక్టర్ ఎం.డి. నాయక్ (సీనియర్ సాధారణ శస్త్రచికిత్స నిపుణులు), డాక్టర్ ఎం. శ్వేత (స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణురాలు) నేతృత్వంలోని స్వర ఆసుపత్రి, అపోలో ఆసుపత్రులతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రోగులకు వారి స్వస్థలాలకు సమీపంలోనే శాస్త్రీయ ఆధారిత అత్యుత్తమ క్యాన్సర్ వైద్య సేవలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నూతన విభాగం సమగ్రమైన ప్రాథమిక వైద్య సంప్రదింపులు, రోగి ఆరోగ్య పరిస్థితికి అను గుణంగా చికిత్స ప్రణాళిక, వ్యాధి నుంచి కోలుకున్న వారి ఆరోగ్యపర్యవేక్షణ,అధునాతన రోగ నిర్ధారణ, నిర్దిష్ట చికిత్సలతో పాటు మరింత సంక్లిష్టమైన వైద్య సహాయం అవసరమైతే బెంగళూరులోని అపోలో ఆసుపత్రులకు మెరుగైన సమన్వయంతో రోగులను సిఫార్సు చేస్తుంది.ఈ నూతన కేంద్రంలో 18 ఏళ్లకు పైగా అనుభవం కలిగి, ఎండీ ఆండర్సన్ క్యాన్సర్ కేంద్రం నుంచి ప్రత్యేక వైద్య శిక్షణ పొందిన ఎండీ, డీఎం బంగారు పతక విజేత డాక్టర్ విశ్వనాథ్ ఎస్ నెలకు రెండుసార్లు స్థానికంగా రోగులకు వైద్య సంప్రదింపులు అందిస్తారు.సంక్లిష్టమైన రక్త సంబంధిత క్యాన్సర్లు, వివిధ రకాల కణితి సంబంధిత వ్యాధుల చికిత్సలో ప్రసిద్ధి చెందిన ఆయన, అత్యంత నైపుణ్యంతో రోగ నిర్ధారణ, రోగులకు రెండవ వైద్య అభిప్రాయం, చికిత్సప్రణాళిక,తదుపరి పర్యవేక్షణను అందిస్తారు. అలాగే బెంగళూరులోని అపోలో ఆసుపత్రులకు చెందిన క్యాన్సర్ చికిత్సా విభాగ సహ వైద్య నిపుణులు డాక్టర్ శిరీష్ కుమార్ కూడా అదనపు వైద్య సహాయం అందించేందుకు ఈ బృందంలో చేరనున్నారు."సమాజానికి ప్రత్యేక క్యాన్సర్ వైద్య సంరక్షణనుఅందించడంఎల్లప్పుడూ మా ప్రాధాన్యత. అగ్రశ్రేణి వైద్య నైపుణ్యానికి, అత్యంత అవసరమైన రోగులకు మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేయడమే మా లక్ష్యం" అని అనంతపురంలోని స్వర ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎం. శ్వేత తెలిపారు. డాక్టర్ విశ్వనాథ్ నాయకత్వం, అపోలో వైద్య బృందం పటిష్టమైన మద్దతుతో ప్రపంచ స్థాయి క్యాన్సర్ సంరక్షణ ఇప్పుడు అనంతపురంలోనే నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆమెవివరించారు.శ్రీస్వరా హాస్పిటల్ (చిరునామా: 6-3-916, 3వ క్రాస్ రోడ్, మారుతి నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ – 515001) వద్ద ప్రతి శుక్ర, శనివారాల్లో ఓపీడీ (ప్రాణ) సేవలు అందుబాటులోఉంటాయి. ముందస్తు అపాయింట్‌మెంట్ కోసం రోగులు +91 77994 45137 నంబర్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చు.

## సేవామందిరం అందుల ఆశ్రమం అయాలకు నెల నెల జీతంనకు విరాళం

✦ దాతలు మడకశిర చేగు బలరాంకు ప్రత్యేక కృతజ్ఞతలు ✦ ఏపీఎన్జిల శ్రీ సత్యసాయిజిల్లా సంయుక్త కార్యదర్శ సిగ్బతుల్లా



**మడకశిర,జూన్ 26,మనంన్యూస్:** సేవామందిరశీ నందుగల అంధుల ఆశ్రమ పాఠశాలలో అంధ విద్యార్థులకు సేవ చేస్తున్న ఆయాలకు ప్రతి నెల రూ 5000 చొప్పున నెలనెల 23500/- ఆర్థిక సహాయం చేసేందుకు ఆర్థిక సహాయం విరాళంగా అందించిన మడకశిరకు చెందిన చేగు బలరాంకు ఏపీఎన్జిఓల శ్రీ సత్యసాయిజిల్లా సంయుక్త కార్యదర్శి సిగ్బత్‌ఉల్లా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మడకశిరకు చెందిన చేగు బలరాం సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా విదేశాల్లో స్థిర పడ్డారన్నారు.అయన మంచి మనసుతో సేవామందిరం అందుల పాఠశాలకు తనవంతు బాధ్యతగా విరాళంను పాఠశాల ఉపాధ్యాయులు యర్రమలకు అందజేశారన్నారు. ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థులైన ఉపాధ్యాయురాలు సల్మా, బ్యాంకు ఉద్యోగి హనీఫ్ లు కూడా అంధుల విద్యార్థులకు కంప్యూటర్లు పని చేయకపోవడంతో వాటిని రిపేర్ చేయుటకు వారు రూ 10వేలు ఆర్థికసహాయంవిరాళం అందించినందుకు అయన ధన్యవాదాలు తెలియజేసారు. చేశార న్నారు. అందుల పాఠశాలకు ఆర్థిక సహాయంచేసినచేగు బలరాంనుఉపాధ్యాయులుఎర్రమల,పూర్వ విద్యార్థులైన సల్మ, హనీఫ్ లను ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ప్రభుత్వంఅంద విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఉద్యో గభర్తీ,అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తు న్నందున విద్యార్థులు కష్టపడి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలనిసిగ్బత్‌ఉల్లా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఝాన్సీ తదితరులు ఆయాలు, అంధ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఘటనపై ఏపీఎస్‌సీపీసీఆర్ పర్యవేక్షణ కొనసాగుతోంది

✦ ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా నివారణకు గట్టి చర్యలు ✦ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస మూర్తి



**మడకశిర,జూన్ 26,మనంన్యూస్:** అనంతపురము ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన ఘటనపై ఏపీఎస్సీపీసిఆర్ పర్వేక్షణ కొనసాగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ ధోని శ్రీనివాసమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేసారు.అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో పిండం (ఫీటస్) లభ్యమైన ఘటనకు సంబంధించిన వార్తలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్రంగా తీవ్రంగా పరిగణించి, వెంటనే సంబంధిత అధికారుల నుంచి నివేదికలు కోరుతూ ఆదేశించడం జరిగిందని పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ ఘటనపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం(డిసిపి యు) జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, ప్రొటెక్షన్ అధికారి శ్రీమతి చంద్రకళలు ఆసుపత్రిని సందర్శించి సమగ్ర విచారణ నిర్వహించారని,వారి ప్రాథమిక నివేదిక ప్రకారం, సంఘటనా స్థలంలో లభ్యమైనది సుమారు ఐదు నెలల గర్భస్థ పిండమని, ఆసుపత్రి రికార్డుల పరిశీలనలో ఆసుపత్రిలో జన్మించిన లేదా చికిత్సలో ఉన్న ఏశిశువూగల్లంతు కాలేదని గుర్తించారన్నారు.అయితే, ఈ పిండం ఆసుపత్రి ప్రాంగణానికిఎలా చేరింది, దానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి, సంబంధిత వ్యక్తులు ఎవరు అనే అంశాలపై పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా విచారణ కొనసాగుతోందన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సంబంధిత అధికారుల ద్వారా ఈ క్రింది అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.ఘటనపై సమగ్ర విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని,ఆసుపత్రి ప్రాంగణంలోని సీసీటీవీ బ్లైండ్ స్పాట్లను తొలగించి భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని,ప్రసూతి, గైనకాలజీ విభాగాలలో పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని,గర్భస్రావాలు, మృత శిశువులు, గర్భస్థ పిండాల నిర్వహణకు సంబంధించిన అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రకటనలో తెలియజేసారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా స్థాయిలో అవసరమైన నివారణచర్యలుచేపట్టాలని,ఈ కేసులో వాస్తవాలు పూర్తిగా వెలుగులోకి వచ్చే వరకు ఏపీఎస్సి పీసీఆర్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని అవసరమైతే సంబంధిత అధికారులకు మరిన్ని ఆదేశాలు జారీ చేయడంతో పాటు, బాధ్యతాయుతమైనపరిపాలనాచర్యలు చేపట్టేలా కమిషన్ చర్యలు తీసుకుంటుందని ఓ పత్రిక ప్రకటన ద్వారా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి స్పష్టంగా వివరించారు.

# ప్రకృతి సాగుతో దోస్తీ

✦ మిశ్రమ పద్ధతుల్లో కూరగాయలు సాగు ✦ జాతీయ స్థాయిలో గుర్తింపు




**బత్తలపల్లి, జూన్ 26 మనం న్యూస్ :** అధిక దిగుబడుల కోసం రసాయనక ఎరువుల వినియోగం అధికంగా ఉండేది ఇలా పండించిన ఆహార ఉత్పత్తుల వల్ల మానవాళికి, పర్యా వరణా నికి హాని జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ప్రకృతి విధా నంలోనూ మేలైన దిగుబడులు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ మహిళా రైతులు.

**దేశీయంగా మంచి గుర్తింపు..** వంద శాతం సేంద్రియ ప్రకృతి సేద్యంలో పండిస్తున్న పంటలకు దేశీయంగానే మంచి గుర్తింపు లభిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్మెంట్ నేచురల్ ఫామింగ్ ( ఏపీ సీఎంఎఫ్ ) ప్రకృతి సేద్యాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నడంతో దీన్ని అంది పుచ్చు కుంటున్నారు కొందరు రైతులు ఈ గుర్తింపుతో పాటు అధిక ఆదాయం పొందుతున్నారు.

**ఆకుకూరలు సాగు...** ప్రకృతి వ్యవసాయం ద్వారా ఏపీ సీఎంఎఫ్ సంస్థలు చిన్నపాటి ఉద్యో గులుగా ఉంటూ ఏటీఎం మోడల్ ( ఎనీ టైం మనీ) ద్వారా ఆకుకూరలు సాగు చేస్తున్నారు. ఇందులో మెంతి ఆకు, పాలకూర, సిర్రాకు, తదితర ఆకుకూరలను పండిస్తూ మంచి ఆరోగ్యం పొందడమే కాక అధిక లాభాలను కూడా పొందు తున్నారు.ఇవిమార్కెట్లోఅధిక డిమాండ్ ఉండడంతో ఈ మహిళలు లాభాలను అర్జిస్తున్నారు.

**గడ్డ జాతి కూరగాయల...**ఏటీఎం మోడల్ లో ఆకుకూరలతో పాటుగడ్డ జాతి ముల్లంగి, బీట్రూట్, క్యారెట్ తదితర పంటలను పండి స్తున్నారు అలాగే వీటికి తోడు తీగజాతి బీర, కాకర, సొరకాయ విత్తనాలు కూడా ఇందులోనే సాగు చేస్తున్నారు. అలాగేకాలిఫ్లవర్,క్యాబేజీ,టమోటా,వంగా, బెండ, అనప,పచ్చిమిరప,కొత్తిమీరవివేకాకఅనేక రకాలకు కూరగాయలపంటలు,చిరుధాన్యాలను సాగు చేస్తూ వారి సంత కాళ్లపై నిలబడి కుటుం బాన్ని పోషిం చుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**రసాయనిక ఎరువులకు రైతులు స్వప్తి...** ప్రస్తుతం రైతులు పంటలు సాగుచేసిన వెంటనే రసాయనిక మందులు వాడుతున్నారు. అయితే ఏపీ సీఎంఎఫ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహనకల్పించివాడికిస్వప్తి పలికించి సేంద్రియ ఎరువులు వీరే సొంతంగా తయారు చేయించి పంటలకు వీటినే పిచికారి చేసుకునే విధంగా చేస్తున్నారు. వీటితో రైతులకు పంట పెట్టుబడికి ఖర్చులు తగ్గించడమే గాక ఆదాయాన్ని పెంచి నాణ్యమైన ఆహార ధాన్యాలను పండించడానికి వీరు కృషి చేస్తున్నారు. గ్రామాలలో రైతులను ప్రకృతి వ్యవసాయం సాగుకు మళ్ళించడానికి తమ వంతు పనిచేస్తున్నామని వీరు పేర్కొన్నారు.

**ఐదు సంవత్సరాలుగా సాగు చేస్తున్నా: సాకే గంగమ్మ....**



ప్రకృతి వ్యవసాయ విధానం గత ఐదు సంవత్సరాల నుండి పంటలను పండిస్తున్నాము. మా కుటుంబ సభ్యులు ఆరోగ్యం కాకుండా ఇతరుల ఆరోగ్యాన్ని కూడా కాపాడాలని సం కల్పంతో పనిచేస్తున్నాము. ఏపీ సీఎంఎఫ్ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మానాయక్ సూచనల మేరకు పంటలను సాగుచేస్తూ పండించిన కూరగాయలు,



ఆకుకూరలను విక్రయించుకుంటూ అధిక ఆదాయాన్ని కూడా పొందుతున్నాము. స్థానికంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు వినియోగదారుల నుంచి డిమాండు ఉంది.

**మార్కెట్లో డిమాండ్ ఉంది : బోయపాటి పార్వతి, గంటాపురం...**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో మా పొలంలో పంటలను సాగు చేస్తున్నాము ఇక్కడ వచ్చిన దిగుబడులకు మార్కెట్లో మంచి డిమాండ్ కూడా ఉంది. ఎలాంటి రసాయనక మందులు వాడ కుండా కేవలం మేమే పొలంలోనే తయారు చేసు కుంటాం డబ్బు కూడా ఆదా అవుతుంది. మాతో పాటు పలువురికి సేంద్రియ ఎరువులను తయారు చేసి అందిస్తున్నాం. ప్రధానంగా పనుల తోటలు యాపిల్, మునగ, జామ, ఆవకాడ పంటలను సాగు చేస్తూ అందులోనే అంతర పంటలుగా టమోటా, పచ్చిమిరపకాయలు, గోరుచిక్కుడు తదితర కూరగాయల సాగు చేస్తున్నాము. ప్రధా నంగా ప్రస్తుతం ఉన్న కాలంలో జబ్బులకు దూరం గా ఉంటున్నాం. ప్రకృతి వ్యవసాయ అధికారుల సలహాలు నిరంతరం పాటిస్తూ ఉన్నాము.



## 30న అమరాపురంలో జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి


– ఎంపీడీఓ రామారావు

**అమరాపురం,జూన్ 26,మనంన్యూస్:** ఇదే నెల 30న మంగళవారం అమరాపురం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో జరిగే మెగా జాబ్ మేళా ను మండలంలోని నిరుద్యోగులైన యువతి,యువకులు సద్వినియోగం చేసుకో వాల్సిందిగా స్థానిక ఎంపీడీఓ డి.రామారావు తెలి పారు.శుక్రవారం తన కార్యాలయంలో విలేకరు లతోఅయనమాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపు ణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో సుమారు బహుళ జాతీయ 10 కంపెనీల ప్రతినిధులు హాజరవు తరన్నారు.మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదావకాశం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 30న మంగళ వారం ఉదయం 9-00 గంటలకు అమరాపురం లోని ఎంపీడీఓ కార్యాలయంలో దాదాపు 10 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 10 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన నున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరు గుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో యు ఎన్ ఓ మిండ, భరత్ స్వాముక్తి, కియా ఇండియా, టాటా ఎలక్ట్రానిక్స్,ఫోక్స్కన్,సుంగవుహైటెక్, కింల్, హ్యుం దాయ్ మొబైస్, లిమ్స్,క్ష ఆటోమోటివ్, లాంటి 10 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొను చున్నాయ న్నారు.ఈజాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ,డిప్లొమా, డిగ్రీ , బి.టెక్, పి.జి, చదివినవారు18సంవత్సరాలనుంచి35 సంవత్స రాల వయసుకలిగినఅభ్యర్థులు అర్హుల న్నారు. ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 15 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందనిఅయనతెలియజేశారు. ఈఇంట ర్వ్యూ



లకుహాజరుఅయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలుజిరాక్స్,ఆధార్కార్డ్,తీసుకొని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు జాబ్ మేళా కు హాజరైఈసదావకాశంనుసద్వినియోగం చేసుకోవా లని ఎంపీడీఓ రామారావు కోరారు. మరిన్ని వివరాలకు , 99666 82246 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని అయన తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు



**ధర్మవరం అర్బన్,జూన్ 26,మనంన్యూస్:** అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు బుడెన్ సబ్, ఆర్య వైశ్య పేరు వీధిలో కులాలకు అతీతంగా బిజెపి నాయకుడు జమీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యువతీ యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ చిందులు వేశారు. జల్ది కార్యక్రమం పురస్కరించుకొని బిజెపి నాయకుడు జమీర్ స్వామివారికి ప్రత్యేక అలంకరణ కోసం వివిధ రకాల పువ్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మొహరం వేడుక కులాలకు అతీతంగా జరుపుకునే పండుగ అన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతో ఆప్యాయతగా అనురాగముతో ఒకచోటకు చేరి చిందులు వేస్తూ ఈ పండుగ వేడుకను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఐకమత్యంగా ఆనందంగా ఈ వాతావరణం నెలకొల్పడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన వ్యక్తం చేశారు. ఇలాంటి ఒడిదడుగులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఎమ్మిగనూరులో ప్రముఖ శుభ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయ స్వామికి ఘన సన్మానం



**మడకశిర,జూన్ 26,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానంద ఆశ్రమం వ్యవస్థాపకులు,ప్రముఖ శుభ వాస్తు పండిత్ చందక చర్ల ధనుశీజయ స్వామిని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఓ కుటుంబం స్వామీజీకి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఫలతాంబూలం,పండ్లు అందించి స్వామీజీ దీవెనలు అందు కున్నారు.పాదాభివందనాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. భూమానంద ఆశ్రమంలో ప్రతి నెల 3న అందిస్తున్న వాస్తు ఉచిత సలహాలు పట్ల ఆకర్షితులైన వారు నివాసం ఉంటున్న ఇళ్లల్లో వాస్తు దోషం నివారణకు స్వామి ఉచితసలహాలతో లబ్దిపొందినఎమ్మిగనూరుకు చెందినఓకుటుంబం ధనుంజయస్వామీజిని తమనివాసంనకుప్రత్యేకంగాఆహ్వానించిఘనంగా సత్కరించడం జరిగిందని స్వామీజీ శిష్య బృందం రవిచంద్ర తదితరులు తెలిపారు.

## నేడు మడకశిరలో జరిగే నాడప్రభు శ్రీ కెంపేగౌడ జయంతోత్సవం ను జయప్రదం చేయండి

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**మడకశిర,జూన్ 26,మనంన్యూస్:** నేడు శనివారం మడకశిర పట్టణం సమీపం లోని బేగార్లపల్లి క్రాస్ వద్దగల కుంచిటిగర సముదాయం ఆవరణంలో నిర్వహించనున్న నాడప్రభు,బెంగళూరు నగర నిర్మాత, దార్శని కులు శ్రీ కెంపేగౌడ వారి జయంతోత్సవం ను జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారా యణ తెలిపారు.శుక్రవారం విలేకరులతో అయన మాట్లాడుతూ నేడు శనివారం ఉదయం 10గంటలకు కుంచిటిగర సముదాయం కల్యాణమండపంలో నాడ ప్రభు చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుం దన్నారు.కావున మడకశిర నియోజక వర్గం లోని కుంచిటి ఒక్కలిగర సంఘం నాయ కులు,పెద్దలు,సోదర సోదరి మణులు,యూత్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా చైర్మన్ లక్ష్మీనారాయణ కోరారు.



## తలపుల జామియా మస్జిద్‌కు విరాళం

### సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసీన్



**కదిరి జూన్ 26 మనంన్యూస్:** తలుపులమండలం కేంద్రంలోని జామియా మస్జిద్ కు రూ 44 వేల రూపాయలు విరాళం అందజేసినట్లు కదిరి సిమ్స్ హాస్పిటల్ ఎండి నిస్సార్ యాసిన్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెలలో మసీదు సందర్శించి నమాజు చేయడం కోసం వచ్చినప్పుడు టైల్స్ అవసరం ఉందని మసీదు పెద్దలు తన దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. సాధ్యమైన తొందరగా నిర్మాణానికి అవసరమయ్యే ఖర్చును తనవంతుగా ఇస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు . మసీదు మరమ్మ తుల కోసం ఇచ్చిన మాట ప్రకారం 44 వేల రూపాయల చెక్కును మస్జిద్ పెద్దలకు అందివ్వడం జరిగినదన్నారు. అదే విధంగా మస్జిద్ ఇమాం కు నూతన చిరుతిండ్ల అంగడి ఉపాధి కోసం 10 వేల రూపాయల ఇవ్వడం జరిగిందన్నారు.ఈసందర్భంగాతలుపుల మాజీసర్పంచ్ ఫయాజ్, మాట్లా డుతూ నిసార్ యాసిన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అభినందిస్తూ అల్లాహ్ ఆయనకు తగినంత శక్తి ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజామియామసీదుకమిటీసభ్యులుమస్జిద్‌సెక్రటరీ ఇస్మాయిల్, మహబూబ్ బాషా,రహ్మాన్ , హిదయత్ , ఎంపీపీ రఫీ నాయక్,మౌలా అలీ, వసీం యాసిన్. ఉపాధ్యాయుడు తాహిర్ అలీ గ్రామస్తులు పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహరం వేడుకలు

**కుందుర్పి జూన్ 26, మనంన్యూస్ :** మండల పరిధిలోని అల్లాపురం, అపిలేపల్లి, తూముకుంట తదితర గ్రామాలలో గ్రామ ప్రజలు మధ్యన మొహరం వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో నిర్వహించారు. గురువారం రాత్రి పెద్ద సరిగి కావడంతో పీర్ల స్వామి ఆలయంలో హుస్సేన్ హుస్సేన్ పంజాలు ను సుందరంగా అలంకరించి పూజారులతో చదివింపులు చేశారు. స్వామివారికి గ్రామస్తులు పానకాలను, చక్కెర ,బెల్లం బొరుగులును ప్రసాదాలను సమర్పించి స్వామి వారి అనుగ్రహం పొందారు. యువకులు గురువారం రాత్రి అంతా



నిప్పు పెట్టిన అలాయి గుండం చుట్టు వరుస క్రమంలో తప్పెట్లకు మోదుకు అనుగుణంగా నృత్యాల ప్రదర్శనతో సావు సెన్ ఆడేలా కుణత ప్రదర్శన చూపర్లను విశేషంగా ఆకట్టుకుంది. శు క్రవారం తెల్లవారుజామున భక్తులు పూజారులు, అగ్నిగుండ ప్రవేశంతో నిప్పుల పైన మూడుసార్లు నడిచి వెళ్ళి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు పీర్ల పంజాలను గ్రామ పురవీధుల గుండా మేళ, తాళాలు, తప్పట్ల మోదుతో ఊరేగించారు. అనంతరం పీర్లను గ్రామ చివర ఉన్న వ్యవసాయ బావికి జలధికి తరలించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హెడ్ కానిస్టేబుల్ జమ్లాన్ భాష ఆధ్వర్యంలో పోలీసు గట్టి బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మొహరం వేడుకలను తిలకించడానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు.

## హిందూపురంలో అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు



### కులమతాలకు అతీతంగా వేలాదిమంది భక్తుల సందడి

**హిందూపురం జూన్ 26 (మనం న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని జల్ది కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హిందూ పురంలోని ఎంజీఎం పాఠశాల మైదానంలో వేలాది మంది ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, ఐకమత్యం, సోదరభావానికి ప్రతీకగా నిలి చింది.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలం కరణకోసం భక్తులు వివిధ రకాల పుష్పా లనుసమ ర్పించారు.యువతీయువకులుఉత్సా హంగా కేరిం తలుకొడుతూ, సంప్రదాయ చిందు లతోవేడుకలో పాల్గొని సందడి చేశారు. మహిళలు, చిన్నారులు, పెద్దలు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను తిలకిం చారు.వేడుకలకుహాజరైనప్రజలు మాట్లా డుతూ, మొహరం అనేది కులమతా లకుఅతీతంగా అంద రూకలిసి జరుపుకునే సామ రస్య పండుగ అని పేర్కొన్నారు. పరస్పర ప్రేమా భిమానాలతో ఒకే వేదికపై చేరి ఆనందంగా వేడు కలు జరు పుకోవ డంఎంతో సంతోషంగా ఉంద న్నారు.ఇలా ంటిపం డుగలుసమాజంలోఐకమత్యాన్ని, సోదరభా వాన్ని మరింతబలోపేతంచేస్తాయని అభిప్రాయ పడ్డారు. వేడుకలుప్రశాంతంగా,ఎలాంటిఅవాం ఛనీయసం ఘటనలు చోటుచేసుకోకుండాఉండేం దుకుపోలీ సులువిస్తృతబందోబస్తుఏర్పాటుచేసిభద్రతా చర్యలు చేపట్టారు.పోలీసుల పర్యవేక్షణలో కార్యక్రమం విజ యవంతంగా,ప్రశాంతవాతావరణంలో ముగిసింది.

## కంప్లైంట్ చేసి మూడు రోజులైనా నమోదు కాని ఎఫ్ఐఆర్..!

### న్యాయం చేయాల్సిన వారే ఆలస్యం చేస్తే... - సామాన్యుడికి న్యాయం ఎక్కడ సారు.?



**పామిడి జూన్ 26 మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలోనీ ఎద్దులపల్లి గ్రామంలోని రైతు ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచినా పోలీసులు ఎఫ్ఐ ఆర్ నమోదు చెయ్యకపోవడంతో ఈ సంఘటన ప్రశ్నార్థకంగా మారింది. అయితే పూర్తి వివరాలు ఇలా..అనంతపురం జిల్లా పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన జి. నెట్టికంటి తన సర్వే నంబర్ 267 లోని భూమికి సంబంధించిన ఫెన్సింగ్ రాళ్లను ఎవరు లేని సమయంలో సుబ్బారెడ్డి,ప్రదీప్‌రెడ్డితమ అనుచరు లతోకలిసి ధ్వంసం చేసి తొలగించారని ఆరోపిస్తూ ఈ నెల 23న సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు.. ఘటన జరిగిన సమయంలోనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందిం చగా, వారు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తద నంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకుఎఫ్ఐఆర్‌నమోదు చేయలేదని, సంఘటనకు సంబంధించిన ఆధారాలను సైతం పోలీసులకు సమర్పించినా చర్యలు లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.తనఫిర్యాదుపైవెంటనేఎఫ్ఐఆర్ నమో దు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకో వడంతో పాటుకేసు నమోదులో జరిగిన జాప్యంపై విచారణజరిపించాలని పోలీసుఉన్నతాధికా రులను కోరుతూ ఇప్పటికైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



## దేవులచెరువులో వి-టెక్ ప్లాస్టో కంపెనీలో అవగాహన కార్యక్రమం

### - మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి - ఉద్యోగులకు శక్తి టీమ్ అవగాహన



**గోరంట్ల, జూన్ 26 మనంన్యూస్ :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోరంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవుల చెరువు గ్రామంలో ఉన్న వి-టెక్ ప్లాస్టో కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో పీకేడీ ఎస్డీ శక్తి టీమ్-1 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పురుష, మహిళా ఉద్యోగులకు గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, కుటుంబం, ఉపాధి, సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో పాల్గొంటే ఎదురయ్యే చట్టపరమైన చర్యలు, జైలు శిక్షల గురించి అవగాహనకల్పించి, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అదే విధంగా పోక్సోచట్టం,బాల్యవివాహాలనివారణ,మహిళలపై లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్ వంటినేరాలపైఅవగాహనకల్పించారు. మహిళా ఉద్యోగులకు శక్తి యాప్ వినియోగ విధానం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించి, సురక్షితమైన, గౌరవప్రదమైన కార్యాలయ వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.



## టీబీ రోగులకు భరోసా కల్పించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

- టీబీ రోగులకు మరో సారి పౌష్టిక ఆహారం అందజేసి మానవత్వం చాటుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్
- వరుసగా ఐదో నెల కూడా టీబీ రోగులతో పాటు 17మంది హెచ్ఐవి రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేసిన 'ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు




**కళ్యాణదుర్గం జూన్ 26 మనం న్యూస్ :** టీబీ వ్యాధిగ్రస్థుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారికి అండగా నిలుస్తోంది ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్. వ్యాధి నుంచి త్వరగా కోలుకోవడానికి పోష కాహారం ఎంతో అవసరమని గుర్తించిన ఆ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ , నియోజకవర్గంలోని 90 మంది టీబీ రోగులకు మరియు 17మంది ఎఆజ వ్యాధి గ్రస్తులకు ఆరు నెలల పాటు పౌష్టికాహారాన్ని అందించే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా, తాజాగా ఐదో నెల పౌష్టి కాహార కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మానికి బెళుగుప్ప మండల విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, డాక్టర్ శశికళ, డాక్టర్ జమిలా బేగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా రోగులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. హర్షం వ్యక్తం చేస్తున్న టీబీ రోగుల తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, క్రమం తప్పకుండా ఐదు నెలలుగా పౌష్టికాహారాన్ని అం దిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులపై టీబీ రోగులు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ ట్రస్ట్ ఒక గొప్ప భరోసానిస్తోందని వారు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, సత్యనారాయణ,అబ్దుల్‌వాహబ్,తిప్పేస్వామి తది తర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. సేవా దృక్పథంతో చేస్తున్న ఈ పనిని స్థానికులు అభినందిస్తున్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ధర్మతేజ



**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 26 మనంన్యూస్** : మండలం భట్టువానిపల్లి గ్రామానికి చెందిన పొలార్పు నాగరాజు ఆహ్వానం మేరకు వారి కుమార్తె జోష్ణవి ఓనీల ఫంక్షన్ వేడుకకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనలతో వెల్లి చిన్నారిని ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా పండుగను జరుపుకోండి



**బత్తలపల్లి, జూన్ 26 మనంన్యూస్:** మొహరం ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ధర్మవరంగ్రామీణ సీఐప్రభాకర్‌గౌడ్‌సూచించారు. శుక్రవా రం బత్తలపల్లి,గంటాపురం,పొట్లమర్రి,వేల్పుమడుగు తదితరగ్రామాలలోపెద్ద సరగత్తిజరుగుతుండడంతో గ్రామాలలోపర్యటించిగ్రామస్తులకుఅవగాహన కల్పించారు. పండుగనుఅన్నికులాలు,మతాలమధ్యఉత్సాహంగా జరుపుకోవా లని. ఘర్షణలకు వెళ్లకూడదని అలాంటిసంఘటనపాల్పడితేచర్యలు తప్పవన్నారు.

## మొహరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**పుట్టపర్తి జూన్ 26 మనంన్యూస్** : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మొహరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యంతోజరుపుకోవాలని జిల్లాఎస్పీ సతీష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పోలీసు అధికారులతో కలిసి జిల్లా పరిధిలోని పలు గ్రామాలు, పట్టణాలను సందర్శించి మొహరం వేడుకల ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొహరం గుండాలు, ఊరేగింపు మార్గాలు, వేడుకలు నిర్వహించే ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ స్థానిక కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశమయ్యారు. వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. మొహరం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో చేరే ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లుతెలిపారు. ఊరేగింపులు,ఇతరకార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులు ముందస్తు అనుమతులు తీసుకుని పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచిం చారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సోదరభావం, ఐకమత్యంతో మొహరం వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. యువతే సమాజానికి ఆదర్శం




- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ
- డ్రగ్స్ వద్దు ఆరోగ్యకరమైన జీవితం ముద్దు..
- మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ బాధ్యత వహించాలి

**పుట్టపర్తి, జూన్ 26 మనం న్యూస్** : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ఈగిల్ సెల్, స్థానిక పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పుట్టపర్తిలో విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఆదేశాల మేరకు, డీపీఈఓ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గణేష్ సర్కిల్ వద్ద ప్రారంభమై ఎనుములపల్లి మీదుగా చిత్రావతి రోడ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పోలీసు అధికారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, యువత, బీసీ, ఎస్సీ హాస్టల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైనవ్యసనమని,వాటివల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజపరంగా తీవ్ర నష్టాలు సంభవిస్తాయని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి విద్య, ఉపాధి, మంచి భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. సమా జంలో మాదక ద్రవ్యాల నిర్మూ లనకు ప్రతి పౌరుడుబాధ్యతగావ్యవహరించాలని,డ్రగ్స్‌కు సంబ




ంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకుతెలియజేయాలని అధికారులు పిలుపునిచ్చారు. "డ్రగ్స్‌వద్దుఆరోగ్యకరమైనజీవితం ముద్దు" అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో మాదకద్రవ్యాలవ్యతిరేకంగావిస్తృతచైతన్యాన్ని కల్పించింది. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ యువరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, శ్రీ సత్యసాయి జిల్లా ఈగిల్ సెల్ ఎస్ఐ శ్రీహరి, బీసీ, ఎస్సీ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కురుబ సంఘ బలోపేతానికి నూతన నాయకత్వం...

### పుట్టపర్తి నియోజకవర్గ కమిటీ ఏకగ్రీవ ఎంపిక



**పుట్టపర్తి, జూన్ 26 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబకురుమ సంఘం ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గ కురుబ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పుట్టపర్తిలోని సాయి ఆరామంలో నిర్వహించిన జిల్లా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. మల్లికార్జున అధ్యక్షతన కమిటీ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ నూతన కమిటీలో గౌరవాధ్యక్షుడిగా యరబల్లి రామచంద్ర, నియోజకవర్గ అధ్యక్షుడిగా బన్యాల రమేష్, ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున (ఒడిసి), ప్రచార కార్యదర్శిగా పెద్దన్న బాధ్యతలు స్వీకరించారు. మండల కమిటీల్లో ఆమడగూరు అధ్యక్షుడిగా కె. రమేష్, ఉపాధ్యక్షుడిగా గౌడకుల ఉత్తప్ప, ఒడిసి మండల అధ్యక్షుడిగా జి. సుధాకర్, ఉపాధ్యక్షుడిగా గోసే భాస్కర్, కొత్తచెరువు గౌరవాధ్యక్షుడిగా బెల్లం రామకృష్ణ, అధ్యక్షుడిగా బేల్దారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా పల్లె జయప్ప, అర్వేటి కిష్ట ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ కురుబ సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, సమాజ హక్కుల పరిరక్షణ, యువతకు మార్గదర్శనం, విద్యాఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమపథకాలనుఅర్హులకు చేరవేయడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం వంటి అంశాలపై నూతన కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమాజ ఐక్యతే సంఘ బలమని, ప్రతి గ్రామంలో సంఘాన్ని బలోపేతం చేసేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోటీడీపీరాష్ట్రకార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. రామాంజినేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏజ్జే చెన్నప్ప, జిల్లా అధ్యక్షుడుకురుబఅశ్వర్తనారాయణ, ప్రధాన కార్యదర్శి కె. శివనంద,రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బులగుండ్లశ్రీనివాసులు,వివిధ జిల్లాలసంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు



## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**గుత్తి , జూన్ 26 మనం న్యూస్ :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యాడికి బస్ స్టాండ్ వద్ద "సే నో టు డ్రగ్స్" పేరుతో అవగాహన కార్యక్రమం, ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. ఉమాదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబ పరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని, మత్తు పదార్థాల సేవనానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు మరియు ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద మాదక ద్రవ్యాల కార్యకలాపాలు గమనించిన వెంటనే ఎక్సైజ్ లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, యువత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపైప్రజల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవనవిధానాన్ని అలవరచుకోవాలని సంకల్పించారు, ఈ కార్యక్రమం లో ఎస్ఐ పి.గోపాల్,హెడ్ కానిస్టేబుల్ వెంకట్ నారాయణ,కానిస్టేబుల్ జాన్ పాల్, శైలజ,మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ యువత క్రీడాభివృద్ధికి దొడ్డయ్య చేయూత..

### క్రికెట్ మైదానాన్ని సిద్ధం చేసిన సేవాభావం



**పరిగి జూన్ 26 (మనం న్యూస్)** :శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం ఎర్రగుంట పంచాయతీలో గ్రామ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎర్రగుంట గ్రామానికి చెందిన దొడ్డయ్య ముందుకొచ్చారు. గ్రామ యువత క్రికెట్ ఆడేందుకు సరైన ఆటస్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఆయన, తన సొంత ఖర్చుతో జేసీబీ సహాయంతో స్థలాన్ని శుభ్రపరచి క్రికెట్ ఆడేందుకు అనువుగా మైదానాన్ని సిద్ధం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ, తమ అభ్యర్థనను వెంటనే స్వీకరించి చర్యలు తీసుకున్న దొడ్డయ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యువత క్రీడాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా



నిలుస్తాయని గ్రామస్థులు కొనియాడారు. అంతేకాకుండా, మరికొన్ని రోజుల్లో క్రికెట్‌కు అవసరమైన క్రీడా సామగ్రిని కూడా అందజేస్తానని దొడ్డయ్య హామీఇచ్చారు. "యువతఅభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాది" అనే లక్ష్యంతో ఆయన చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా బైసాని రఘు రామ్ గుప్తా

**–ఆర్యవైశ్య యువజన సంఘ బలోపేతానికి కృషి చేస్తా**
**– బైసాని రఘు రామ్ గుప్తా**



**గోరంట్ల, జూన్ 26 మనం న్యూస్ :** ఆర్యవైశ్య మహాసభ శ్రీ సత్యసాయి జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా (వైస్ ప్రెసిడెంట్) గోరంట్ల పట్టణానికి బైసాని శ్రీనివాసులు గుప్తా కుమారుడు బైసాని రఘు రామ్ గుప్తా నియమితులయ్యారు. ఆర్యవైశ్య లెజెండ్ మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ప్రేరణతో, రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరి లక్ష్మయ్య ఆశీస్సులతో, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు కండె రాజేష్ మార్గదర్శకత్వంలో, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ సహకారంతో ఈ నియామకం జరిగినట్లు వెల్లడించారు. సమాజ సేవ పట్ల రఘు రామ్ గుప్తాకు ఉన్న నిబద్ధత, యువతతో ఉన్న సత్సంబంధాలు, సేవాభావాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఆయన నాయకత్వంలో జిల్లా యువజన సంఘం మరింత బలోపేతమై, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బైసాని రఘు రామ్ గుప్తాకు జిల్లా వ్యాప్తంగా ఆర్య వైశ్య నాయకులు, యువజన సంఘ సభ్యులు అభినందనలు తెలి యజేస్తూ, ఆయన విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# మాదకద్రవ్యాల పై అవగాహన ర్యాలీ

**కదిరి రూరల్ జూన్ 26 మనం న్యూస్:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, శుక్రవారం కదిరి పట్టణంలో లా అండ్ ఆర్డర్ పోలీసులు మరియు ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్ అండ్ బీ బంగ్లా నుండి ప్రారంభమై వేమారెడ్డి సర్కిల్, టవర్ క్లాక్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి కదిరి టౌన్ ఇన్‌స్పెక్టర్ డి.వి. నారాయణ రెడ్డి , ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరారెడ్డి ఎక్సైజ్ సబ్–ఇన్‌స్పెక్టర్ భువనేశ్వరి , రేడ్స‌సంస్థ డైరెక్టర్ భానూజ లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,





యువత సమాజ నిర్మాణంలో పోషించాల్సిన బాధ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల తయారీ, రవాణా, విక్రమ్ నిల్వ వినియోగంపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని వారు తెలిపారు . ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై ఎన్, డి పి ఎస్ చట్టం1985 ప్రకారం కేసుల నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని ప్రజలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొహర్రం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 26:** రానున్న మొహరం పండుగను శాంతియుత వాతావరణంలో, పరస్పర సామరస్యంతో నిర్వహించుకోవాలని హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని మగ్ధూమ్ నగర్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, కమిటీ సభ్యులు, ప్రజలు మరియు పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి మొహరం పండుగ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఐ జనార్ధన్ మాట్లాడుతూ ఎలాంటి వదంతులు, అపోహలను నమ్మకుండా పోలీసులతో సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మగ్ధూమ్ నగర్‌లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు కీలక ప్రాంతాల్లో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. జిల్లా పోలీసు శాఖ మొహరం పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేసింది.





## ఘనంగా సీనియర్ పాత్రికేయుడు చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 26:** సీనియర్ జర్నలిస్టు అందరికి సుపరిచితుడు టీవీ9 విలేకరి చంద్రశేఖర్ రెడ్డి జన్మదినం శుభ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. జర్నలిస్టు మిత్రులు ఈ బర్తడే వేడుకలో ప్రతి ఒక్కరూ పాల్గొని చంద్రశేఖర్ రెడ్డికి పూలహారాలు, పుష్ప గుచ్చాలు అందించి, శాలువాలతో సన్మానించి అభినందనలతో జన్మ దినం శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం అంటే ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రత్యేకమైన రోజని మనం ఈ లోకంలోకి వచ్చిన రోజును ఆనందంగా, ఆత్మీయుల మధ్య జరుపుకోవడమే జన్మదిన వేడుకయని హిందూపురం పాత్రికేయులు అభిప్రాయ పడ్డారు. చంద్రశేఖర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని హిందూపురం విలేకరులు పేర్కొన్నారు. అంతే కాక పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, ఆయన శ్రేయోభిలాషులు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి రూరల్ జూన్ 26 మనం న్యూస్:** కదిరి పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి నియోజకవర్గం కు చెందిన 22 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 18 లక్షల 55 వేల 509 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 594 మంది లబ్ధిదారులకు గాను మొత్తం 5,08,37,998 /- రూ 5కోట్ల 8లక్షల 37వేల 998 రూపాయలు చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తో పాటు టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మండల కన్వీనర్లు రాజశేఖర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన బొమ్మన శ్రీరామ్ రెడ్డి



**శింగనమల జూన్ 26 మనం న్యూస్:** సింగనమల మండల పరిధిలోని కొరివిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ తలారి నాగమునయ్య శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరామ్ రెడ్డి. కొరివిపల్లి గ్రామానికి వెళ్లి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు రఘునాథ్ రెడ్డి. మదన్ రెడ్డి. మాజీసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. శంకర్. శేఖర్ రెడ్డి. మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శివ. మాజీ డీలర్ ప్రభాకర్. నరేష్. రాజన్న తదితరనాయకులతో కలసి నాగమునయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## కేతిరెడ్డి పెద్దారెడ్డి నీ కలిసి సంఘీభావం తెలిపిన గుత్తి వైసీపీ నాయకులు



**గుత్తి జూన్ 26 (మనం న్యూస్ ):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శుక్రవారం తాడిపత్రి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామూహిక దీక్ష కు సంఘీభావం గా తాడిపత్రి పట్టణంలో హౌస్ అరెస్టులో ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డినీ కలిసి గుత్తి వైసిపి నాయకులు జిల్లా నాయకుడు రామసుబ్బారెడ్డి, వాల్మీకి శివ, బాణాల రమేష్ రెడ్డి, వరదరాజులు, గుత్తి టౌన్ యూత్ కన్వీనర్ తపెల మురళి గుత్తి టౌన్ బీసీ సెల్ కన్వీనర్ వాల్మీకి పవన్ కుమార్,హనుమంత్ రెడ్డి,మహేష్ రెడ్డి,తాడిపత్రి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ చిన్నపరెడ్డి బ్రహ్మారెడ్డి, పెద్దడుగురు మండలం మేధావుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి,పెద్దడుగురు మండల సోషల్ మీడియా కన్వీనర్ వడ్ల సుబ్బు ఆచారి సంఘీభావం తెలిపారు.

## గుత్తి లో ఘనంగా మొహర్రం ముగింపు వేడుకలు

**గుత్తి జూన్ 26 (మనం న్యూస్ ):** గుత్తి పట్టణం నందు శుక్రవారం మొహరం పండుగ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా గుత్తి కోటలోని నాగులబావి నుండి పురవీధుల గుండా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఏనుగుల భావి వద్దకు ఊరేగింపుగా వెళ్లడం జరిగింది. అనంతరం స్వామివారికి చదివింపులు కార్యక్రమం నిర్వహించి పీర్ల చావడి దగ్గరకు దగ్గరకు పీర్ల స్వాములను తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వాములను దర్శించుకోవడం జరిగింది.





# గాయపడిన టీడీపీ కార్యకర్తలకు పరామర్శ

- ధైర్యం చెప్పిన ధర్మతేజ
-వడ్డీపాళ్యం గ్రామానికి చెందిన నాగమణి, ఈరన్నకు గాయాలు
-కూలీ పనులకు వెళ్లిన సమయంలో ప్రమాదం
-మాగ్నేస్ ఆసుపత్రిలో చికిత్స
- ఎమ్మెల్యే సూచనతో ధర్మతేజ పరామర్శ.



**కుందుర్పి జూన్ 26 మనంన్యూస్:** కూలీ పనులుకు వెళ్ళిన నాగమణి,ఈరన్న లు గాయాలు అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ పర్మర్శించి వారికి ధైర్యం చెప్పారు . శుక్రవారం అనంతపురం జిల్లా కుందుర్పి మండలం,మలయనూరు గ్రామ పంచాయతీ మజరా వడ్డీపాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కూలీ పనులకు వెళ్లిన సమయంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈక్రమంలోనేఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, అమిలినేని, సురేంద్రబాబు సూచనల మేరకు టీడీపీ నాయకుడు దేవినేని, ధర్మతేజ, అనంతపురం నగరంలోని మాగ్నిస్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నాగమణి, ఈరన్నలును పరామర్శించారు. అనంతరరాధితులకు ఆయన ధైర్యం చెప్పిన ధర్మతేజ: గాయపడిన కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ధర్మతేజ వారికి ధైర్యం చెప్పారు. త్వరగా వారు ఇరువురు కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో తాడిపత్రికి పోలీసులు అడ్డంకులు

## – పార్టీ కార్యాలయం వద్ద భారీ పోలీసులు బందోబస్తు




**కళ్యాణదుర్గం, జూన్ 26, మనం న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఇచ్చిన 'ఛలో తాడిపత్రి' పిలుపు ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా పార్టీ శ్రేణులను అడ్డుకునేందుకు పోలీసులు కళ్యాణదుర్గంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిఘా నీడలో వైసీపీ కార్యాలయం**

పార్టీ పిలుపు మేరకు తాడిపత్రికి తరలివెళ్లేందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేశారు. అయితే, తెల్లవారుజాము నుంచే స్థానిక పార్టీ కార్యాలయం చుట్టూ ఇద్దరు సీఐల పర్యవేక్షణలో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. కేవలం యూనిఫాం ధరించిన పోలీసులే కాకుండా, మఫ్టీలో ఉన్న సిబ్బంది కూడా కార్యాలయం వద్ద నిఘా ఉంచి, నాయకులు, కార్యకర్తల కదలికలను నిశితంగా పరిశీలించారు.

ప్రజాస్వామ్య హక్కుల కాలరాత అంటూ ప్రభుత్వం పై : తలారి రంగయ్య ఫైర్

పోలీసుల ఆంక్షల మధ్యే నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వందలాది మంది కార్యకర్తలు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తలారి రంగయ్య మీడియాతో మాట్లాడుతూ

**పోలీసుల తీరుపై మండిపడ్డారు:**

"ప్రజాస్వామ్యయుత పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును ప్రభుత్వం పోలీసులతో కాలరాయిస్తోంది. కార్యకర్తలను అడ్డుకున్నంత మాత్రాన మా పోరాటం ఆగదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి."

పోలీసుల భారీ మోహరింపుతో తాడిపత్రికి బయలుదేరేందుకు చేపట్టిన ప్రయత్నాలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో కళ్యాణదుర్గం పార్టీ కార్యాలయం వద్ద కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము విధులు నిర్వహిస్తున్నామని పోలీసులు చెబుతుండగా, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తమను అడ్డుకుంటున్నారని పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న బీజేపీ ప్రభుత్వం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలి**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేఎస్ షానవాజ్**



**కదిరి రూరల్ జూన్ 26 మనం న్యూస్:** కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం లీకులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్నదని శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎస్ షానవాజ్ శుక్రవారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏ పి సి సి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు . రాజస్థాన్ లోని కోట పట్టణం లో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారని భారీ ఎత్తున యువత ర్యాలీలో పాల్గొని రాహుల్ గాంధీ కు మద్దతుగా నిలబడ్డారని నీట్ యు పి ఎస్ సి లాంటి అనేక పరీక్షలు నిర్వహణలో కేంద్ర ప్రభుత్వశీ నిర్లక్ష్య దొరణిగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు,ప్రాణాలతో చల గాటమడుతున్నారని సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని , ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకి అప్పగిస్తూ నిరుద్యోగ సమస్య సృష్టిస్తుందని, దేశం లోని విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర అసహనం లో ఉన్నారని, కోట లో జరిగిన ర్యాలీ కి అంచనాలకు మించి యువత స్పందించిన తీరు స్పష్టం చేస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రం లో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అల్లాబకష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా, డీసీసీ ఉపాధ్యక్షులు నాగభూషణ, మండల అధ్యక్షులు సురేష్, బాబు, రామి రెడ్డి, నాగేంద్ర,సుజాత్ ఖాన్ జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాసీన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు .

# నడిపి సావిడిలో ప్రత్యేక పూజలు



**నార్పల జూన్ 26 మనం న్యూస్** : మండల కేంద్రంలోని నడిపి మకాన్ నందు ముజావర్లు పీర్లకు శుక్రవారం రోజు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మకాన్ నందు కొలువైన హుసేన్,హుస్సేన్, ఉన్నూరప్ప స్వామి, ఇమామె ఖాసీం స్వాములకు భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముజావర్లు ఫతేహాలు చదివించారు.

# కూలీలకు రోజువారి వేతనం పెంచాలి...

ప్రజా సంఘాల నాయకులు



కదిరి రూరల్ జూన్ 26 మనం న్యూస్: కదిరివ్యవసాయ పరిశోధన కేంద్రంలో రోజువారీ కూలీలకు రూ.600 వేతనం అమలు చేయాలనీ శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

కదిరి ప్రాంతంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న ంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, డీహెచ్‌పీఎస్, సీపీఐ, రైతు సంఘం, ప్రజానాట్యమండలి నాయకులు ఏ ఆర్ ఎస్ కేంద్రాన్ని పరిశీలన చేసి కూలీలతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి. కదిరప్ప సిపిఐ పట్టణ అధ్యక్షుడు లి యాకత్ అలీ లు మాట్లాడుతూ కదిరి పరిసర ప్రాంతాల్లో రోజువారీ కూలీలకు ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని, వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఎనిమిది గంటలు కష్టపడి పనిచేసినా కేవలం రూ.300 మాత్రమే చెల్లించడం అన్యాయమని వారు తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్య, వైద్యం, రవాణా తదితర ఖర్చులు విపరీతంగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో రూ.300 వేతనంతో కుటుంబాన్ని పోషించడం అసాధ్యమని పేర్కొన్నారు. వందల సంఖ్యలో పనిచేస్తున్న రోజువారీ కూలీలకు కనీసం రూ.600 రోజువారీ వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని, వ్యవసాయ పరిశోధన శాఖ అధికారులను వారు డిమాండ్ చేశారు.కూలీలకు చట్టబద్ధమైన కార్మిక హక్కులు, సంక్షేమ సౌకర్యాలు కల్పించి, ఉపాధి భద్రతతో పాటు తగిన వేతనాలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆదినారాయణ డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కె. అంజన బాబు, డీహెచ్‌పీఎస్ జిల్లా కోశాధికారి ఎల్.వి. రమణ, ప్రజానాట్యమండలి నాయకుడు భాస్కర్, రైతు సంఘం నాయకుడు చంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిప్పన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తాదులకు తాగునీరు పంపిణీ

**నార్పల జూన్ 26 మనం న్యూస్** గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తాదులకు తాగునీరు పంపిణీ చేస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ నాగార్జున వెల్లడించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు గ్రామీణ త్రాగునీటి సరఫరా శాఖ అధికారులు జనార్ధన్ ఆధ్వర్యంలో భక్తాదులకు తాగునీరు ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామని, భక్తాదులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ నాగార్జున, ఆలయ ఈవో శోభ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జనార్ధన్ తెలిపారు.




# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్26మనంన్యూస్:–కదిరి పట్టణంలోని ఆర్‌డబి వసతిగృహం నందు శుక్రవారం కదిరి నియోజకవర్గం కు చెందిన 22 మందికి మంజూరు అయిన 18,55,509.00 రూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 594 మంది లబ్ధిదారులకు గాను మొత్తం 5,08,37,998 /- రూ కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బాధితులకు అందచేశారు.

